క్లుప్తంగా

నేటి నుంచి లివింగ్ స్టోన్ చర్చి వార్షికోత్సవం

టెక్కలి: టెక్కలి తెంబూరు రోడ్ జంక్షన్‌లోని లివింగ్ స్టోన్ చర్చి వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. రెండు రోజుల పాటు వేడుకలు జరుగుతాయని పాస్టర్ కణితి అబ్రహం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తొలి రోజున యవ్వనస్థుల, 25న స్త్రీల సదస్సులు జరుగుతాయని పేర్కొన్నారు. బహిరంగ సువార్త సదస్సులకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి క్రైస్తవ సంఘ పెద్దలు హాజరవుతారన్నారు.

నేడు కొఠారీలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొఠారీ సచివాలయం పరిధిలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి రాంపత్ని చిట్టిబాబు ఆదివారం తెలిపారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

కంబాలరాయుడుపేటలో..

వజ్రపుకొత్తూరు: మండలంలోని కంబాలరాయుడుపేటలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొనాలన్నారు.

తక్షణ సాయం అందజేత



సాయాన్ని అందజేస్తున్న నాయకులు

కంచిలి: అంపురం పంచాయతీ పరిధి పద్మతుల గ్రామానికి చెందిన పులి కృష్ణారావు (45) గుండెపోటుతో ఇటీవల మృతి చెందారు. ఈయన కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద రూ. ఒక లక్ష మంజూరైంది. ఇందులో తక్షణ సాయం కింద పది వేల రూపాయలను స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేతులమీదుగా మృతిని భార్యకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఆర్‌బీకే అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, స్థానిక నాయకుడు మద్ది అప్పారావు, ఉపసర్పంచ్ లింగం కేశవరావు, పిట్ట దుర్యోధన ఉన్నారు.

త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



పెద్దబమ్మిడి గ్రామంలో ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

కోటబొమ్మాళి: పెద్దబమ్మిడి, చిన్నబమ్మిడి, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లో పోలాకి మండలం తలసముద్రం గ్రామానికి చెందిన హిందూజ్ఞానవేదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత భగవద్గీతపై ఆదివారం ప్రచారం చేపట్టారు. భగవద్గీత సారంశాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో వేదిక కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు గోవింద్, రాము, రమేష్, దినేష్, సతీష్, తిరుమలమ్మ, కల్యాణి, కల్పన ఉన్నారు.

వైభవంగా చక్రధరస్వామి చందనోత్సవం



చందనోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: బెజ్జిపుట్టుగలోని చక్రధర పెరుమాళ్లస్వామికి అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆదివారం చందనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ అనువంశిక అర్చకులు బాలక సత్యనారాయణ స్వామి, రాజేష్ స్వామి, నరసింహంస్వామిల పర్యవేక్షణలో మూలవిరాట్ విగ్రహానికి ఉన్న చందనాన్ని తొలగించి నూతనంగా భక్తులు సమర్పించిన చందనాన్ని పూతపూశారు. అంతకుముందు గత ఏడాది పెట్టిన చందనాన్ని నారికేళ జలాలతో అభిషేకాలతో తొలగించారు. కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బంగారం పోయిందని ఫిర్యాదు

మందస: బీరువాలో ఉంచిన మూడు తులాల బంగారం పోయిందని మందస పట్టణంలోని కరణంవీధికి చెందిన నెయ్యిల దుదిష్టి ఫిర్యాదు చేసినట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వై.రవికుమార్ ఆదివారం చెప్పారు.

ఆధ్యాత్మికశోభ



లొద్దపుట్టిలోని ధనరాజ్ తులసమ్మ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు మేళతాళాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో అమ్మవారి ప్రతిరూపంగా భావించే గజముద్దను ఊరేగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు ఆలయం వద్ద ఏర్పాట్లు చేశారు. - ఇచ్ఛాపురం రూరల్



వడ్డివాడ గ్రామంలోని రమాసమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. ప్రత్యేక పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఆలయ ధర్మకర్త శ్రీనుస్వామి, రామారావు, ముద్దపు రమణ, రాజ్‌కుమార్ పూజలు చేశారు. -సంతబొమ్మాళి



ఇచ్ఛాపురం పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి వారికి చందనోత్సవాన్ని పండితులు శాస్త్రోక్తంగా ఆదివారం నిర్వహించారు. స్వామివారిని అధికసంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. -ఇచ్ఛాపురం

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్'



మందస: కంచమయికాలనీలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు



వజ్రపుకొత్తూరు: అమలపాడులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో సర్పంచ్ దున్న రత్నం తదితరులు

'జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజా సర్వే నిర్వహించేందుకు ఇంటింటికీ వెళ్తున్న సచివాలయ ఇన్‌చార్జిలు, గృహసారథులు, వలంటీర్లకు ప్రజల నుంచి ఘన స్వాగతం లభిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం పలు గ్రామాల్లో కార్యక్రమం జరిగింది.



టెక్కలి: గూడేం గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు



కవిటి: గొర్లెపాడు పంచాయతీ ఖాజూరు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నరేంద్రయాదవ్

వైఎస్సార్‌సీపీతోనే యాదవులకు గుర్తింపు

● ఎమ్మెల్సీ రామారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

సోంపేట: యాదవ సామాజికవర్గానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే గుర్తింపు లభించిందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండల యాదవుల సంఘం ఆధ్వర్యంలో కొర్లాం గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్తు రామారావు, చామంతి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యాదవులకు ఎమ్మెల్సీ పదవి లభించడం అభినందించదగ్గ విషయమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి గుర్తింపు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ.. తాను ఇలాంటి పౌర సన్మానాలు అందుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే కారణమన్నారు. పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో యాదవులకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించాలన్నారు. కార్యక్రమంలో యాదవ కుల సంఘ ప్రతినిధులు నర్తు నరేంద్రయాదవ్, దాసరి రాజు, గుమ్మడి రామదాసు, కొల్లి ఈశ్వరరావు, బతకల మోహనరావు, మద్దిలి నాగేష్, మాధవరావు, పిన్నింటి ఈశ్వరరావు, మద్దు వాసుదేవు, కోట రాజు పాల్గొన్నారు.

రూ.95 లక్షలతో నాడు-నేడు పనులు



శ్లాబ్ పనులకు పూజలు చేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: బెండి ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకం ద్వారా రూ.95 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర తెలిపారు. భవనాలకు శ్లాబ్ వేసే పనులకు ఆదివారం పూజలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో పాఠశాలలకు మహర్దశ పట్టిందన్నారు. పాఠశాలకు ఫేజ్-2 కింద రూ.95 లక్షలు మంజూరు కాగా ఈ నిధులతో మూడు అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మించి వాటికి రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించడం, మేజర్, మైనర్ మరమ్మతులు, ప్రహరీ నిర్మించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.మన్మథరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, ఉప సర్పంచ్ టి.రామూర్తి, హనుమంతు రంగారావు దొర, కె.హేమసుందన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె.క్రిష్ణారావు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ మృతికి సంతాపం



సవర రామయ్య (ఫైల్)

మందస: కొండలోగాం పంచాయతీ రామరాయి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ సవర రామయ్య (45) అనారోగ్యంతో మరణించారు. ఈయన సామాజిక కార్యక్రమాలతో పాటు క్రీడలను ప్రోత్సహించేవారు. రామయ్య మృతి పట్ల మందస జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, కొండలోగాం ఎంపీటీసీ సభ్యురాలు సవర ఢిల్లేశ్వరి, కొండలోగాం, టంగరాపుట్టి సర్పంచ్‌లు సవర రోజా, సవర నవిత, ఆలిండియా ఎంప్లాయిమెంట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు సవర జగన్నాయకులు, ఆర్టీసీ ఈయూ నాయకులు అప్పన్న, చిన్నబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవర బాలకృష్ణ, నందేసు తదితరులు సంతాపం తెలియజేశారు.

ఎమ్మెల్సీ దువ్వాడ పరామర్శ

టెక్కలి: పట్టణానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు కూన పార్వతి అత్త మల్లమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. మల్లమ్మ మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీటీసీ సభ్యురాలు భర్త సుదర్శన్‌రావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పి.జనకమోహన్‌రావు, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు, నాయకులు చింతాడ గణపతి, ధవళ కృష్ణ, కె.అజయ్, బి.తులసీరావు, ఎస్.మోహన్, బసవల రమేష్ ఉన్నారు.



పరామర్శలో దువ్వాడ శ్రీనివాస్, నాయకులు

పిల్లలకు అండగా..

కవిటి: సీహెచ్‌కపాసుకుద్దిలో తల్లిని కోల్పోయిన ఇద్దరు పిల్లలు ఒంటరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ కాయ దమయమంతి, భీమసేన్ దంపతులు ఉదారంగా స్పందించారు. బాధిత కుటుంబ సభ్యుల సమక్షంలో చిన్నారులకు రూ. పది వేల నగదుతో పాటు దుస్తుల్ని ఆదివారం అందించారు. దాతలు ఉదారంగా స్పందించి పిల్లలకు అండగా నిలవాలని భీమసేన్ కోరారు.



కవిటి: పిల్లలకు సాయం అందజేస్తున్న దృశ్యం

ఆదిత్యుని సన్నిధిలో ప్రముఖులు



పత్తిపాడు ఎమ్మెల్యే ప్రసాద్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు



ఆదిత్యుని జ్ఞాపికను స్వీకరిస్తున్న ఏపీ ప్రభుత్వ సలహాదారుడు చంద్రశేఖరరెడ్డి

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని తొలి వైశాఖ మాస ఆదివారం సందర్భంగా రాష్ట్రస్థాయి ప్రముఖులు దర్శించుకున్నారు. కాకినాడ జిల్లా పత్తిపాడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్ కుటుంబసమేతంగా స్వామిని దర్శించుకున్నారు. సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ఎమ్మెల్యే దంపతులు స్వామికి క్షీరాన్న భోగాన్ని సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ సలహాదారుడు ఎస్.చంద్రశేఖరరెడ్డి కుటుంబసమేతంగా స్వామిని దర్శించుకున్నారు. ఈయన వెంట ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌదరి పురుషోత్తమనాయుడు, జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు హనుమంతు సాయిరాం తదితరులున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొమ్మదేవర వెంకట సుబ్బారావు దంపతులు కూడా స్వామిని దర్శించుకున్నారు. వీరికి కూడా ప్రత్యేక దర్శనాలు చేయించి, తీర్థప్రసాదాలు అందజేసారు.

ఒప్పంద కార్మికులకు పనిదినాలు కల్పించాలి



కార్మికులతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

రణస్థలం: యునైటెడ్ బ్రూవరీస్ ఒప్పంద కార్మికులందరికీ పూర్తిస్థాయిలో పనిదినాలు కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 24న చేపట్టనున్న చలో రణస్థలం తహసీల్దార్ కార్యాలయం విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు.

బంటుపల్లి కూడలిలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములిచ్చిన స్థానికులైన ఒప్పంద కార్మికులకు పూర్తిస్థాయి పనిదినాలు ఇవ్వకుండా అర్థాంతరంగా నిలుపుదల చేసిందని, యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. డిమాండ్ ఉన్నప్పటికి ఆర్డర్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. పూర్తిస్థాయి పనిదినాలు కల్పించాలని, లేనిపక్షంలో చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆదేశించినా యాజమాన్యం లెక్క చేయడం లేదన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి సాయం



మహాలక్ష్మికి సాయం అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: బెండి గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితురాలు అల్లాడ మహాలక్ష్మికి మైటీ హెల్పింగ్ ఫౌండేషన్ రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచింది. ఈమె పరిస్థితిపై ఇటీవల 'సాక్షి' దిన పత్రికలో కథనం ప్రచురితం కావడంతో స్పందించిన ఫౌండేషన్ ప్రతినిధులు బెండి గ్రామానికి చేరుకుని ఆమె యోగక్షేమాలు తెలుసుకుని తమవంతుగా ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాకేష్, సతీష్, రాజేష్, రేవతీపతి, జోగారావు, ప్రశాంత్, రాజశేఖర్ ఉన్నారు.

శ్రీశయన సంఘ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న దీనబందు

సోంపేట: శ్రీశయన సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సంఘ అధ్యక్షుడు లొట్ల దీనబందు కోరారు. బెంకిలి, బారువ గ్రామాల్లో సంఘ ప్రతినిధులతో ఆదివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామస్థాయిలో సంఘాలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు పేర్కొన్నారు. సంఘంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. సంఘ కార్యదర్శి రాము, నాయకులు దానయ్య, తాతయ్య, ధర్మరాజు, ధర్మారావు, షణ్ముఖరావు పాల్గొన్నారు.

సుదర్శన యాగానికి శుభరాట



శుభరాట వేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

కవిటి: బల్లిపుట్టుగలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వచ్చేనెల 4, 5, 6 తేదీల్లో నిర్వహించనున్న సుదర్శననారసింహ యాగానికి శుభ రాట మహోత్సవం ఆదివారం నేత్రపర్వంగా జరిగింది. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, స్థానిక సర్పంచ్ శ్రీకన్య, రజనీకుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శుభ రాట వేశారు. లోకకల్యాణార్థం వర్షాలు బాగా కురవాలని కురవాలని, ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు లేకుండా వ్యవసాయం సాగాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో తులతూగాలని కాంక్షిస్తూ చేపడుతున్న ఈ యాగంలో ఉద్దానం నలుచెరగులా ఉన్న భక్తులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

మంత్రి అప్పలరాజుకు కండ్ర కులస్తుల కృతజ్ఞతలు



మంత్రి అప్పలరాజును సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: కండ్ర కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ కేటగిరీలోకి మారుస్తూ జీవో ఇచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ సామాజిక వర్గీయులు ధన్యవాదాలు తెలియజేశారు. రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడానికి కృషి చేసిన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుని పలాసలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. దుశ్శాలువతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎ.మోహన్‌బెహరా, హల్లారావు, త్రినాథ్‌బెహరా, గోపినాథ్ బెహరా, రామచంద్రబెహరా, ఉమాబెహరా, మురా బెహరా పాల్గొన్నారు.

రక్షణ పనులు ప్రారంభం



పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ వెంకటరావు తదితరులు

మందస:

మూలిపాడు పంచాయతీని ఆనుకుని మహేంద్రతనయ నది ప్రవహిస్తోంది. ఏటా మూలిపాడు గ్రామం సరిహద్దు కోతకు గురవుతోంది. సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుసిరి వెంకటరావు ఈ సమస్యను ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు కణితి కృష్ణారావు, ప్రసన్నకుమార్‌ల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కోతకు గురవుతున్న ప్రాంతంలో సిమెంట్ రహదారి, నీరు పారడానికి పెద్ద కాలువలు నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేశారు. నిధులు మంజూరు కావడంతో ఆదివారం పనులను ప్రారంభించారు. కాలువలు, సీసీరోడ్డు నిర్మాణం పనులు ఒకేసారి జరుగుతుండడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల తరబడి వేధిస్తున్న సమస్యను పరిష్కరిస్తుండడంతో సర్పంచ్ వెంకటరావును గ్రామస్తులు అభినందించారు. పనులను సర్పంచ్‌తోపాటు ఉపసర్పంచ్ రామచంద్రచౌదరి, మాజీ సర్పంచ్ గౌరహరి రోమహంతి పరిశీలించారు.

మాజీ ఎంపీ కణితికి ఘన నివాళి



విశ్వనాథం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: లయన్స్ క్లబ్ ఆఫ్ పలాస-కాశీబుగ్గ సభ్యుల ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన పార్లమెంటు మాజీ సభ్యుడు డాక్టర్ కణితి విశ్వనాథానికి లయన్స్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్మృత్యంజలి ఘటించారు. తొలుత క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీలు విశ్వనాథం చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయాలు కొనసాగించేందుకు లయన్స్ క్లబ్ ట్రస్టీగా విశ్వనాథం కుమార్తె శారద రాజేష్‌ను ఏకగ్రీవంగా క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు. అలాగే డాక్టర్ రాజేష్ దేవరకొండ, ఉషా హేమాచలం కణితి, దువ్వాడ ఉమా మహేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులను టీచర్‌లను కొత్తగా లయన్స్ సభ్యులుగా చేర్చుకున్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ నెమలిపురి అప్పారావు, సెక్రటరీ తమ్మినాన మాధవరావు, కోశాధికారి వీరఘటం వెంకటరావు, కణితి హేమాచలం, వజ్జ బాబూరావు, డాక్టర్ ఆర్.ఆనందరావు, పైల సూర్యనారాయణ, పి.జవహర్, ఎండుదొర, హేమాచలం, దోకి రామారావు పాల్గొన్నారు.